RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 97 | మంగళవారం 11 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## వైభవంగా సీఎం రేవంత్

# వరుణ యాగం..

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వరుణ యాగాన్ని నిర్వహిస్తోంది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో కృష్ణా నది ఒడ్డున ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది.వరుణ యాగంలో భాగంగా అత్యంత కీలకమైన పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వార్త 2లో









విద్యార్థుల ఆందోళనలు, పోలీసు

## చర్యలపై చర్చకు సిద్ధం: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు..

దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, వారిపై పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విద్యార్థుల ఉద్యమానికి సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చించేందుకు కేంద్రం సిద్ధమేనని ఆయన ఇవాళ (సోమవారం) తెలిపారు. అయితే, సభా కార్యక్రమాలను అడ్డుకునేలా విపక్షాలు హంగామా చేయకూడదని స్పష్టం చేశారు.'విద్యార్థుల ఉద్యమం, దానికి సంబంధించిన పరిణామాలపై పూర్తి స్థాయి, సవివరమైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

2



తమిళ్ తాయ్ వాజ్తుతోనే

## ప్రారంభం.. తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

తమిళనాడులో భాషా, సాంస్కృతిక గుర్తింపునకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను తప్పనిసరిగా ఆలపించేలా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానం ప్రకారం తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను ఆలపించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించింది.

2



2

జార్ఖండ్‌లో విద్యార్థుల

## ఆందోళన ఉద్ధృతం.. నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జ్..

జార్ఖండ్‌లోని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్ధృతమైంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్‌లపై చర్యలు తీసుకోవాలంటూ జేపీఎస్?సీ, జేఎస్ఎస్‌సీ అభ్యర్థులు, విద్యార్థులు ఇవాళ (సోమవారం) అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో గందరగోళం నెలకొంది. నిరసనకారులను చెదకొట్టేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు లాఠీఛార్జ్ కూడా చేశారు.

మనుషులకు 'ఆధార్' లాగే..

## భూములకూ 'భూధార్': మంత్రి పొంగులేటి



2

జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. విమర్శించారు.



ట్రైబ్యునల్స్ సంస్కరణల

## బిల్లుకు లోక్‌సభ ఆమోదం

విపక్షాల ఆందోళనల నడుమ ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం మూజువాణి ఓటుతో బిల్లును సభ ఆమోదించింది. అనంతరం లోక్‌సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు.

కోటి మందికిపైగా స్మార్ట్

## రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం: జగ్గారెడ్డి



2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు(సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు.

'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా

## దేశభక్తి చాటాలి: రాంచందర్ రావు

2



## ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి వాకిటి శ్రీహరి

2

# విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యలపై చర్చకు సిద్ధం: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, వారిపై పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విద్యార్థుల ఉద్యమానికి సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చించేందుకు కేంద్రం సిద్ధమేనని ఆయన ఇవాళ (సోమవారం) తెలిపారు. అయితే, సభా కార్యక్రమాలను అడ్డుకునేలా విపక్షాలు హంగామా చేయకూడదని స్పష్టం చేశారు.'విద్యార్థుల ఉద్యమం, దానికి సంబంధించిన పరిణామాలపై పూర్తి స్థాయి, సవివరమైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే చర్చ జరుగుతున్నప్పుడు, హోంమంత్రి లేదా ప్రభుత్వం సమాధానం ఇస్తున్న సమయంలో విపక్షాలు సభలో అంతరాయం కలిగించకూడదు. హోంమంత్రి ఇచ్చే సమాధానాన్ని వారు వినాలి' అని రిజిజు పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనల సందర్భంగా ఢిల్లీలో పెల్లెట్ గన్స్, బిహార్‌లోని సివాన్‌లో ఏకే-47 వినియోగంపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓ జాతీయ పత్రికలో రాసిన వ్యాసం నేపథ్యంలో కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలపై హోంమంత్రి అమిత్ షా ఇప్పటివరకు ఎలాంటి విచారణకు ఆదేశించలేదని, కనీసం ప్రకటన కూడా చేయలేదని ఆ వ్యాసంలో రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యార్థులపై జరిగిన దాడిని హోంమంత్రి సమర్థిస్తున్నారనే విషయాన్ని ఆయన మౌనం స్పష్టం చేస్తోందని ఆరోపించారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు విపక్షాలు ప్రతిరోజూ నోటీసులు ఇస్తున్నప్పటికీ వాటిని తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు పాల్పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీలో విద్యార్థులపై టియర్ గ్యాస్, మేకులు అమర్చిన లాఠీలతో దాడి చేశారని, పెల్లెట్ గన్స్ ప్రయోగించారని ఆయన పేర్కొన్నారు. బిహార్‌లోని సివాన్‌లో ఏకే-47 వినియోగంపైనా ఎంపీ ప్రశ్నలు లేవనెత్తారు. నీట్ పరీక్షలో అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలపై ప్రభుత్వం చర్చకు ముందుకు రావడం లేదని మండిపడ్డారు. కాగా, కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో పార్లమెంట్‌లో ఎలాంటి వాడీవేడి చర్చ జరగనుందోననే ఆసక్తి నెలకొంది.

# నాగార్జునసాగర్‌లో వైభవంగా సీఎం రేవంత్ వరుణ యాగం..

. హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వరుణ యాగాన్ని నిర్వహిస్తోంది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో కృష్ణా నది ఒడ్డున ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది.వరుణ యాగంలో భాగంగా అత్యంత కీలకమైన పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర క్రతువులో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇవాళ సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ప్రారంభమైన ఈ మహా యాగం, సాయంత్రం కాసేపట్లో ఘనంగా ముగియనుంది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో... రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు చెందిన అర్చకులు, ఏకంగా 108 మంది ఋత్వికులు ఈ యాగంలో పాలుపం చుకున్నారు.









## ప్రత్యేక యాగశాల ఏర్పాట్లు

కృష్ణా నది ఒడ్డున ఉన్న నాగార్జునసాగర్ విజయవిహార్ వెనుక ప్రాంతంలో ప్రత్యేకంగా యాగశాలను తీర్చిదిద్దారు. భారీ పందిరితో పాటు యజ్ఞవేదికలు, పగోడాలు, ప్రవచనశాలను సిద్ధం చేశారు. అంతేకాకుండా, యాగాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లను కూడా ఏర్పాటు చేశారు.

# తమిళ్ తాయ్ వాజ్తుతోనే ప్రారంభం.. తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులో భాషా, సాంస్కృతిక గుర్తింపునకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను తప్పనిసరిగా ఆలపించేలా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది.తీర్మానం ప్రకారం తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను ఆలపించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించింది. డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, పీఎంకే, వీసీకే, సీపీఐ, బీజేపీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తదితర పార్టీల సభ్యులు తీర్మానానికి మద్దతు తెలిపారు. అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.'తమిళ్ తాయ్ వాజ్తు' విషయంలో తమిళనాడులో రాజకీయ వివాదం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందుగా వందే మాతరం, జాతీయ గీతం తర్వాత 'తమిళ్ తాయ్ వాజ్తు'ను ఆలపించడంపై విమర్శలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో గతంలోలాగానే ముందుగా 'తమిళ్ తాయ్ వాజ్తు' గీతాన్ని ఆలపించాలనే డిమాండ్ మరింత బలపడింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తాజాగా ఆమోదించిన తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మనుషులకు 'ఆధార్' లాగే.. భూములకూ 'భూధార్': మంత్రి పొంగులేటి

హనుమకొండ, అన్వేషనేత్రం ప్రతినిధి

జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలి: రాంచందర్ రావు

హైదరాబాద్,

'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు(సోమవారం) తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామని.. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు.అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు.

# జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉధృతం.. నిరసనకారులపై పోలీసుల లాఠీఛార్జ్..

రాంచీ: అన్వేషనేత్రం ప్రతినిధి

జార్ఖండ్‌లోని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉధృతమైంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్‌లపై చర్యలు తీసుకోవాలంటూ జేపీఎస్?సీ, జేఎస్ఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు ఇవాళ (సోమవారం) అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో గందరగోళం నెలకొంది. నిరసనకారులను చెదకొట్టేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు లాఠీఛార్జ్ కూడా చేశారు. కాగా, ఈ నిరసనల్లో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వేలాది మంది రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాంచీకి చేరుకున్నారు.అసెంబ్లీ వైపు కదులుతున్న విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఆందోళనకారులు వాటిని దాటుకుంటూ ముందుకు సాగారు. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. వాటర్ కేనన్లతో నీళ్లు చిమ్ముతుండగా.. కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. మరోవైపు, లాఠీఛార్జ్ చేయగా పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసుల చర్యలను లెక్కచేయని కొందరు విద్యార్థులు బారికేడ్లపైకి ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అవకతవకలపై విద్యార్థులు మండిపడుతున్నారు. పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడంతో పాటు తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని పట్టుబడుతున్నారు.

# కోటి మందికిపైగా స్మార్ట్ రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం: జగ్గారెడ్డి

సంగారెడ్డి,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు(సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభని 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



# ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఇంటర్నెట్ డెస్క్:

విపక్షాల ఆందోళనల నడుమ ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం మూజువాణి ఓటుతో బిల్లును సభ ఆమోదించింది. అనంతరం లోక్‌సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. ట్రైబ్యునళ్ల సారథులు, సభ్యుల అర్హతలు, నియామక ప్రక్రియలో సమర్థత, పారదర్శకతను పెంచి ఏకరూపతను సాధించాలని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 'ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లు'ను సిద్ధం చేశారు.'నేషనల్ ట్రైబ్యునల్ కమిషన్' ఏర్పాటుకు విధివిధానాలను దీనిలో పొందుపరిచారు. ఒక ఛైర్‌పర్సన్, నలుగురు సభ్యులతో ఇది ఏర్పాటవుతుంది. వీరిలో ఇద్దరు న్యాయ రంగం నుంచి, ఇద్దరు సాంకేతిక రంగం నుంచి ఉంటారు. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తిని గానీ, హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని గానీ కమిషన్ సారథిగా నియమిస్తారు.




అన్వేషనేత్రం

# ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనతో గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (ఫ్రీ జీణ్) కింద ఆర్థిక సేవల పరిస్థితి, జనధన్ ఖాతాల సంఖ్య, రూపే కార్డుల జారీ, ఆధార్ అనుసంధానం, ఖాతాల నిర్వహణ, డీబీటీ ప్రయోజనాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లలో డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ మౌలిక వసతుల విస్తరణపై కూడా వివరాలు కోరారు.వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వరంగల్ జిల్లాలో పీఎంజేడీవై ఖాతాలు 2024 మార్చిలో 2,69,894 ఉండగా.. 2026 మార్చి నాటికి 3,02,317కు పెరిగాయి. ఇదే సమయంలో ఆధార్‌తో అనుసంధానమైన ఖాతాలు 2,18,133 నుంచి 2,65,470కు చేరాయి. రూపే కార్డులు 2,12,030 నుంచి 2,26,409కు పెరిగాయి.జన్‌ధన్ ఖాతాల సంఖ్య పెరిగినప్పటికీ ఆపరేటివ్ ఖాతాల సంఖ్యలో తగ్గుదల నమోదైంది. 2024 మార్చిలో 2,28,257 ఖాతాలు ఆపరేటివ్‌గా ఉండగా.. 2026 మార్చి నాటికి ఆ సంఖ్య 2,20,607కు తగ్గింది. పీఎంజేడీవై ఖాతాలకు అనుసంధానమైన డీబీటీ పథకాల వివరాలను కేంద్ర స్థాయిలో ప్రత్యేకంగా నిర్వహించడం లేదని కేంద్ర మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, జిల్లాలో జనధన్ ఖాతాల సంఖ్య పెరగడం స్వాగతించదగ్గ పరిణామమే అయినప్పటికీ, ఖాతాలు తెరవడమే కాకుండా అవి నిరంతరం వినియోగంలో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, అణగారిన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా చేరేందుకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరం చేయాలన్నారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహనను మరింత విస్తరించి, మహిళలు, రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు సహా ప్రతి వర్గానికి ఆర్థిక అక్షరాస్యత కల్పించాలని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో బ్యాంకింగ్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, ప్రతి అర్హుడికి బ్యాంకింగ్ సేవలు, డీబీటీ ప్రయోజనాలు అందేలా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.



# వరంగల్ ఐటీఐని 'హబ్'గా అప్ గ్రేడ్ చేయాలి

**పీఎం-సేతు కింద హాస్టల్ మంజూరు చేయండి**

**కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వినతి**

వరంగల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను పీఎం-సేతు పథకం కింద 'స్పోక్' నుంచి 'హబ్'గా అప్‌గ్రేడ్ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసి వివరించారు.1959లో ఏర్పాటైన వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రస్తుతం సుమారు 1,402 మంది శిక్షణ పొందుతున్నారని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధికంగా ఉన్నందున సంస్థను ఆధునిక సౌకర్యాలతో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎస్‌సీసీఎల్ భూపాలపల్లి, ఎన్టీపీసీ రామగుండం, కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్, కాజీపేట--వరంగల్ రైల్వేతో పాటు ఇతర పారిశ్రామిక రంగాల విస్తరణతో భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు భారీగా డిమాండ్ ఏర్పడనుందని కడియం కావ్య వివరించారు. ఐటీఐని హబ్‌గా అభివృద్ధి చేస్తే ఆధునిక సాంకేతిక పరికరాలు, పరిశ్రమలకు అవసరమైన కోర్సులు, అప్రెంటిస్‌షిప్, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు.వరంగల్ ప్రభుత్వ ఐటీఐని హబ్‌గా, హనుమకొండ, కాజీపేట, భూపాలపల్లి, మహబూబాబాద్‌లోని సంబంధిత సంస్థలను స్పోక్‌లుగా అభివృద్ధి చేయాలని ఎంపీ ప్రతిపాదించారు. దీనివల్ల ఉమ్మడి ప్రాంతంలో నైపుణ్య శిక్షణను సమన్వయంతో విస్తరించి, అధిక సంఖ్యలో యువతకు ఆధునిక శిక్షణ అందించవచ్చని పేర్కొన్నారు.వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రస్తుతం ప్రత్యేక హాస్టల్ సదుపాయం లేదని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు నిత్యం సుదూర ప్రయాణాలు చేయాల్సి వస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పీఎం-సేతు కింద ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల వసతి, భోజనం, పారిశుద్ధ్యం, చదువు తదితర సౌకర్యాలతో కూడిన హాస్టల్ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు.వరంగల్ ఐటీఐని హబ్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు హాస్టల్ భవనానికి ప్రాధాన్యం ఇచ్చి మంజూరు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.





నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వరుణయాగం పూర్ణాహుతి కార్యక్రమం ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు సూచించారు.



# పంద్రాగస్టున ప్రజలకు సంక్షేమ కానుకలు





2.25 లక్షల మందికి నూతన పింఛన్లు.
5 లక్షల కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ.
3 నుంచి 4 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్.
1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# భూత్పూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్‌కు మరో షాక్.. కాంగ్రెస్‌లో చేరిన కీలక నాయకులు.

భూత్పూర్ నియోజకవర్గం : దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భూత్పూర్ మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా ౹ు మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ ఆంగోత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ యువనాయకుడు కాట్రవత్ ఆనంద్ నాయక్ గారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నేడు ఎమ్మెల్యే జియంఆర్ గారి సమక్షంలో, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడవత్ బాలకోటి గారి ఆధ్వర్యంలో.. వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, భూత్పూర్ మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి గారు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగిరెడ్డి గారు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
దేవరకద్ర నియోజకవర్గం.








# లీడర్ సాబ్.. జన్మదిన శుభాకాంక్షలు. సీఎం





నాగార్జున సాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
నల్గొండజిల్లా నాగార్జునసాగర్ లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి కొండా సురేఖగారు
మంత్రి గారికి స్వాగతం పలికిన నల్గొండ జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ శ్రీచంద్రశేఖర్ గారు, దేవాదాయ శాఖ డైరెక్టర్
శ్రీ హనుమంత రావుగారు, సిఈ (ఇరిగేషన్)
శ్రీ శ్రీనివాస్ రెడ్డిగారు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు...!!

# వెల్గటూర్ లో మిషన్ భగీరథ పైపులైన్ పనుల ప్రారంభం

?వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా చూసేందుకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో మిషన్ భగీరథ పనులు నేడు ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచ్ బండమీది కవిత-గోపి,పాలక వర్గం, స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యేక అభివృద్ధి నిధుల (౹ాణఖీ) కింద మంజూరైన 5 లక్షల రూపాయల వ్యయంతో ఈ పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ పనుల ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీళ్లు అందజేయడం జరుగుతుందని, త్వరలోనే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్ రావు,జిల్లా అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,వార్డ్ సభ్యులు నక్క సురేష్,గుమ్ముల లక్ష్మీ,నాయకులు గుమ్ముల వెంకటేశ్,వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్, బుసర్తి గంగారం,మిషన్ భగీరథ ౹ాజు సాయి,కారొబార్లు పంబాల సతీశ్,లకుమల్ల సాయి పాల్గొన్నారు










RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఎడారి గుండెల్లో దాగిన జ్ఞాననిధి



థార్ ఎడారి.. అంతులేని ఇసుక సముద్రం.. మండే ఎండలు.. దూరంగా కనిపించే ఒంటెల బారులు.. గాలికి ఎగిరే ఇసుక తుఫాన్లు.. ఇవే రాజస్థాన్ గురించి మనకు తెలిసిన చిత్రాలు. కానీ అదే ఎడారి గుండెల్లో, భూమికి ఇరవై అడుగుల లోతులో, శతాబ్దాల జ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని నిశ్శబ్దంగా నిలిచిన ఒక మహోన్నత గ్రంథాలయం ఉందని ఎంతమందికి తెలుసు? జైసల్మేర్ జిల్లాలోని శ్రీ భదారియా మాతాజీ ఆలయం ప్రాంగణంలో ఉన్న ఈ భూగర్భ గ్రంథాలయం కేవలం పుస్తకాల నిల్వగది కాదు. అది కాలానికి సాక్ష్యం. సంస్కృతికి సంరక్షకుడు. మానవ జ్ఞాపకాల శాశ్వత నిలయం. ఆలయ ద్వారం వద్ద భక్తిగీతాలు ఆలపిస్తున్న కళాకారుల స్వరాలు మనసును మైమరపింపజేస్తాయి. కానీ మెట్లను దిగుతూ భూమి అడుగుభాగంలోకి ప్రవేశించగానే ఆ స్వరాలన్నీ క్రమంగా మౌనమైపోతాయి. ప్రపంచపు కోలాహలం వెనుకబడిపోతుంది. మిగిలేది ఒక అపూర్వమైన నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దమే అక్కడి నిజమైన భాష. ఆ భాష పేరు సుమారు 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, వరుసగా అమర్చిన 562 అలమారాల్లో రెండు లక్షలకు పైగా పుస్తకాలు కాలాన్ని కాపాడుతున్న సైనికుల్లా నిలబడి ఉంటాయి. ప్రతి అలమార ఒక కథ చెబుతుంది. ప్రతి పుస్తకం ఒక యుగాన్ని పలుకుతుంది. ప్రతి పేజీ ఒక నాగరికత ఊపిరిని మనకు వినిపిస్తుంది. ఈ మహత్తర కలకు రూపకల్పన చేసిన మహనీయుడు హర్వంశ్ సింగ్ నిర్మల్. పంజాబ్‌కు చెందిన ఈ ఆధ్యాత్మికవేత్త ఇరవై ఐదు సంవత్సరాల పాటు ఆలయ ప్రాంగణంలోని గుహలో తపస్సు చేశారు. మతం, కులం, భాష అనే భేదాలకు అతీతంగా జ్ఞానమే మానవాళిని ఏకం చేస్తుందనే విశ్వాసంతో ఆయన ఈ గ్రంథాలయాన్ని నిర్మించారు. విద్య, మానవత, సేవ– ఈ మూడు విలువలను జీవిత ధ్యేయంగా స్వీకరించిన ఆయన, 'ప్రపంచం జ్ఞానాన్ని వెతుక్కుంటూ ఇక్కడికి రావాలి' అనే మహత్తర స్వప్నాన్ని సాకారం చేశారు. జెన్ జెడ్‌కు ఆర్ఎస్ఎస్ వత్తాసు 1983లో ప్రారంభమైన నిర్మాణం పదిహేనేళ్ల కృషి తరువాత పూర్తయింది. తరువాత దేశం నలుమూలల నుంచే కాదు, ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుంచి పుస్తకాలు చేరాయి. ఎవరో ఒకరు కానుకగా ఇచ్చిన పుస్తకం. ఒక పండితుడు భద్రపరిచిన అరుదైన గ్రంథం. ఒక భక్తుడు అందించిన మతగ్రంథం. ఇలా వేలాది చేతుల ఆశీస్సులతో ఈ జ్ఞానసముద్రం ఏర్పడింది. ఈ గ్రంథాలయంలో మతగ్రంథాల నుంచి ఆధునిక విజ్ఞానశాస్త్రం వరకు విస్తారమైన సేకరణ ఉంది. హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలకు చెందిన పవిత్ర గ్రంథాలు, తత్వశాస్త్రం, చరిత్ర, భూగోళశాస్త్రం, వైద్యం, న్యాయశాస్త్రం, సాహిత్యం, జర్నలిజం, నవలలు, ప్రపంచ చరిత్ర... ఇలా ఎన్నో విభాగాలకు చెందిన అపురూప గ్రంథాలు ఇక్కడ ఉన్నాయి. హిందీతో పాటు ఆంగ్లం, సంస్కృతం, ఉర్దూ భాషల్లోనూ విలువైన పుస్తకాల సంపద దర్శనమిస్తుంది. కొన్ని పుస్తకాలు కాలాన్ని కూడా మించిపోయాయి. వెయ్యి సంవత్సరాల నాటి హస్తప్రతులు, చెట్టు బెరడుపై రాసిన గ్రంథాలు, అరుదైన పాత ముద్రణలు ప్రత్యేక పెట్టెల్లో అత్యంత జాగ్రత్తగా భద్రపరచబడ్డాయి. అవి కేవలం పుస్తకాలు కావు; ఈ గ్రంథాలయం భూగర్భంలో నిర్మించబడటానికి కూడా గొప్ప కారణం ఉంది. సమీపంలోని పోఖ్రాన్ ప్రాంతంలో ఎగిసే ధూళి, మండే ఎడారి వేడి పుస్తకాలకు హాని కలిగించకుండా ఉండేందుకు దీనిని భూమి అడుగున నిర్మించారు. భారీ ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, గాలిలో తేమను నియంత్రించే సంప్రదాయ పద్ధతులు, ప్రతి పుస్తకాన్ని కాలానుగుణంగా తెరిచి గాలి తగిలించడం –ఇవన్నీ గ్రంథాలయ సిబ్బంది ప్రేమతో నిర్వహించే సేవలు. అక్కడ పుస్తకాలను సంరక్షించడం ఒక ఉద్యోగం కాదు, అది ఒక యజ్ఞం. ఈ జ్ఞానాలయం పక్కనే వేలాది ఆవులతో కూడిన విశాల గోశాల ఉంది. ప్రకృతిని, జీవజాలాన్ని, జ్ఞానాన్ని సమానంగా గౌరవించే జీవన తత్వానికి ఇది ప్రతీక. వేల ఎకరాల పవిత్ర వనప్రాంతాన్ని సంరక్షిస్తూ, లక్షలాది భక్తులకు సేవలందిస్తూ ఈ ట్రస్ట్ మానవతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది. అనాథ శిశువులకు 'ఊయల' జోల ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు. వారిలో చాలామంది ఈ భూగర్భ గ్రంథాలయాన్ని సందర్శించిన తరువాత ఆశ్చర్యంతో ఒక్క మాటే అంటారు. –'ఇలాంటి ప్రదేశం కూడా ఉందా!' నేడు ఇది కేవలం గ్రంథాలయం కాదు; జ్ఞాన యాత్రికులకు ఒక పవిత్ర తీర్థక్షేత్రం. డిజిటల్ ప్రపంచం మన చేతిలోకి వచ్చినా, సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వచ్చినా, పుస్తకాన్ని తాకిన అనుభూతి, పేజీ తిప్పిన ఆనందం, గ్రంథాలయంలో కూర్చొని చదివే ప్రశాంతతను ఏ సాంకేతికత భర్తీ చేయలేదు. అందుకే భదారియా భూగర్భ గ్రంథాలయం నేటి తరానికి ఒక మౌన సందేశాన్ని ఇస్తోంది–. ఈ గ్రంథాలయం మనకు మరో గొప్ప పాఠం నేర్పుతుంది. దేవాలయాలు కేవలం ప్రార్థనలకే కాదు; జ్ఞానానికి కూడా నిలయాలుగా మారగలవని. పుస్తకాలను సంరక్షించడం అంటే కాగితాన్ని కాపాడటం కాదు; ఒక జాతి చరిత్రను, సంస్కృతిని, భావితరాల భవిష్యత్తును కాపాడటం అని ఈ జ్ఞాన మందిరం నిశ్శబ్దంగా చెబుతోంది. ఎడారిలో నీటి బొట్టు ఎంత విలువైనదో, అజ్ఞానపు చీకటిలో ఒక మంచి గ్రంథాలయం అంతే విలువైనది. జైసల్మేర్ భూగర్భ గ్రంథాలయం కేవలం రాజస్థాన్ గర్వకారణం మాత్రమే కాదు; భారతదేశ పఠన సంస్కృతికి, జ్ఞాన సంపదకు, మానవతా విలువలకు చిరస్థాయిగా నిలిచే అపూర్వ చిహ్నం. 'గ్రంథాలయం అనేది పుస్తకాల భవనం కాదు; అది గతాన్ని భద్రపరుస్తూ, వర్తమానాన్ని వెలిగిస్తూ, భవిష్యత్తును నిర్మించే జ్ఞాన దేవాలయం. పుస్తకాలు నిశ్శబ్దంగా ఉంటాయి.. కానీ అవి చెప్పే కథలు తరాలను మేల్కొలుపుతాయి.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హొండా షోరూంలో ఇటీవల హొండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హొండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హొండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హొండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హొండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హొండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

**పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.**

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# కట్టంగూరు టీఆర్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు

ఏకగ్రీవంగా ఎన్నిక.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



నల్లగొండ /కట్టంగూరు, ఆగష్టు 10 ( అన్వేషనేత్రం ప్రతినిధి )

: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సమాఖ్య (టీఆర్‌టీఎఫ్) కట్టంగూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం పరడ జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ పాఠశాల సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం నిర్వహించిన మండల సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, శ్రీనివాసులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో టీఆర్‌టీఎఫ్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కట్టంగూరు మండల శాఖ అధ్యక్షుడు చిట్టబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారు ముప్పిడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ గా మీలా మహదేవ్ ఏకగ్రీవ ఎన్నిక





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :10 ( అన్వేషనేత్రం):

లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ గా ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పి వి సి ఎండి మీలా మహదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం లయన్స్ ఐ హాస్పిటల్ నందు వారు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు పాల్గొన్నారు.లయన్స్ ఐ హాస్పిటల్ కార్యదర్శిగా పెండెం చంద్రశేఖర్ కోశధికారిగా చిలుముల సునీల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా తోట శ్యామ్ ప్రసాద్, కక్కిరేణి చంద్రశేఖర్, పోలబోయిన నర్సయ్య, సంయుక్త కార్యదర్శి ఈగ దయాకర్ గుప్త,ఇసి సభ్యులుగా నూక వెంకటేశంగుప్తా,భోనగిరి భాస్కర్, చల్లా లక్ష్మికాంత్, బెలిదె అంజయ్య, మిర్యాల సుధాకర్, కుమ్మరికుంట్ల లింగయ్య, ఆరె సురేష్ రెడ్డి, పటేల్ నర్సింహా రెడ్డి రాచకొండ శ్రీనివాస్,ధర్మారావు గౌరవ సలహా దారులు గా గుణగంటి రాములు గుడిపూడి వెంకటేశ్వర రావు,మొరిశెట్టి లక్షాది లను ఎన్నుకున్నారు.



తెలంగాణ రాష్ట్ర శ్రేయస్సు,సకాలంలో వర్షాలు కురిసి,జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ,నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన మహా వరుణయాగంలో,108 మంది రుత్వికులు,11 హోమ కుండాలతో,వేద పండితుల ఆధ్వర్యంలో,ప్రత్యేక మంత్రోచ్చారణలు,హోమాలు,పూర్ణాహుతి ఈ యాగాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి - గీత గార్లు దంపతులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఢ మాజీ సీఎల్పీ నేత గౌరవ శ్రీ కుందూరు జానా రెడ్డి గారు,రాష్ట్ర మంత్రివర్యులు మరియు జిల్లా శాసనసభ్యులతో పాటు కలిసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు



# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

## సూర్యాపేట లో జైలు బరో విజయవంతం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :10 (అన్వేషనేత్రం):

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన జైలు భరో పిలుపు ను పోలీస్ నిర్బంధాలను ఛేదించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవనము నుండి కొత్త బస్ స్టాండ్ నుండి సిపిఐ ,ఏఐటీయూసీ ,ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘం,



ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కొత్త బస్ స్టాండ్ నుండి నేషనల్ హైవే 65 రోడ్డు పై జైల్ భరో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం. అక్రమ అరెస్టులను ఖండించండీ. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు, కార్మిక, ప్రజలకు వ్యతిరేకంగా దేశంలో బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న విధానాల మూలంగా పేదరికం, అసమానతలు పెరిగిపోతున్నాయి. అమెరికా,



బ్రిటన్, లండన్ తదితర దేశాలతో బిజెపి కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలను ఉపసంహరించుకోవాలని, పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాలతో భారత ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ ఒప్పందాలు చేసుకోవడం, భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులకు అవకాశం కల్పించడం రైతులను సంక్షేమలోకి నెట్టివేయడమేనని తెలిపారు. ఇతర దేశాలలో పండించిన పంటలను భారత్ కు దిగుమతి చేస్తే జీరో సుంకం విధించడం భారత్ పంటలను ఎగుమతి చేస్తే 50% శుంకాలను విధించడం మోడీ ప్రభుత్వ అసమర్థ విధానాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. మరోవైపు దేశంలో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోడీ ప్రభుత్వ పాసిస్తూ విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులలో జైలు బరో కార్యక్రమాలు నిర్వహిస్తున్న రైతు కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామికమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి



మేకల శ్రీనివాస్ రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధూళిపాల ధనంజయనాయుడు, రెమిడీల రాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, బూర వెంకటేశ్వర్లు యాదగిరి, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, కామేష్ వివిధ ప్రజా సంఘాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలి.. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియాలి


వరుణ యాగంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





నల్లగొండ/నాగార్జునసాగర్, (అన్వేషనేత్రం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు నిండి, పంటలు పండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన వరుణ యాగంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. వర్షాలు విస్తారంగా కురిసి జలాశయాలు నిండాలని, ప్రతి ఎకరానికీ సాగునీరు అందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి పంట దిగుబడులు పెరగడంతోపాటు రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని భగవంతుడిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.



# ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి రేపటి పర్యటన వివరాలు

ఉదయం 09:00 గంటలకు

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఉదయం 10:15 గంటలకు

నకిరేకల్ మండల పీణూ కార్యాలయంలో నిర్వహించే మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 02:00గంటలకు

నార్కట్‌పల్లి పట్టణంలోని పీణూ కార్యాలయంలో నిర్వహించే మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారు. కావున ఆయా మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతము చేయగలరు

మీ

గాయం శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నార్కట్ పల్లి





# నాగార్జునసాగర్‌లో ఘనంగా వరుణ యాగం

## పూర్ణాహుతితో ముగింపు..

## పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు

**నల్లగొండ/నాగార్జునసాగర్, ఆగష్టు 10 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

దేశ, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో కృష్ణా నది తీరాన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 108 మంది ఋత్వికులు, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య క్రతువును నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున 4.05 గంటలకు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా యాగం ప్రారంభమైంది. తొలుత గోపూజ నిర్వహించి, యాగ ప్రదక్షిణ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ఋష్యశృంగ పూజ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. కృష్ణా నది ఒడ్డున చతుర్విధ పారాయణంతో కొనసాగిన యాగం సాయంత్రం 3.24 గంటలకు పూర్ణాహుతితో పరిసమాప్తమైంది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో, మేళతాళాల నడుమ ముఖ్యమంత్రి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు యాగశాలలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. సీఎంకు ఘన స్వాగతం: సాగర్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి బీసీ సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రోడ్లు, భవనాలు,







సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. పాల్గొన్న ప్రముఖులు: వరుణ యాగంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.



చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, ప్రేమ్ కరణ్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, వివిధ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలి -- వరుణ దేవుడిని ప్రార్థిస్తూ మహావరుణ యాగం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు.

రైతుల పంటలు పుష్కలంగా పండాలి.. చెరువులు, ప్రాజెక్టులు నిండాలి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ నాగార్జునసాగర్, ఆగస్టు 10: తెలంగాణ రాష్ట్ర రైతులు పండిస్తున్న పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మహావరుణ యాగంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై వరుణ దేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు నీటి పారుదల శాఖ, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆర్‌డబి శాఖ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ





సీఎల్పీ నేత, సీనియర్ నాయకులు శ్రీ కుందూరు జానారెడ్డి శాసన మండలి చైర్మెన్ గుత్తా శుఖేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ వేముల వీరేశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ గారు పాల్గొన్నారు.రెడ్డి గారిని, మంత్రులను ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ..“తెలంగాణ రైతన్నల కష్టమే మన కష్టం. రైతు పంట పండితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఈ వానాకాలంలో రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారు. వారికి అవసరమైన సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలి. ప్రతి రైతు ఇంట సంతోషం వెల్లివిరియాలి అనేదే మా ఆకాంక్ష” అని అన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షాలపై రైతుల్లో ఆందోళన నెలకొన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో మహావరుణ యాగం నిర్వహించడం ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలకు, సాగునీటి వనరులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు“వర్షాలు సమృద్ధిగా కురిస్తే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయి. భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతులకు సాగునీరు అందుతుంది. పంటలు పుష్కలంగా పండుతాయి. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది” అని బాలు నాయక్ గారు అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో వర్షపాతం విషయంలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగంపై సూచనలు అందిస్తోందని తెలిపారు.“ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు పంటకు ప్రకృతి సహకరించాలని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలని, రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఈ మహావరుణ యాగం సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే నాగార్జునసాగర్ ప్రాంతం నుంచి తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించే జల వనరులు సమృద్ధిగా నిండాలని, నల్లగొండ జిల్లా రైతులతో పాటు దేవరకొండ నియోజకవర్గంలోని రైతులు కూడా పుష్కలమైన పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజాప్రతినిధులుగా తమ పూర్తి సహకారం ఉంటుందని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు స్పష్టం చేశారు.





# రాష్ట్ర సుభిక్షం ఉండాలని నాగార్జునసాగర్‌లో మహా వరుణయాగం





రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి.. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలి అనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ వద్ద కృష్ణా నది ఒడ్డున మహా వరుణయాగం నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఈ పవిత్ర యాగం నిర్వహించబడింది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి దంపతులు రుత్వికుల మార్గదర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. 108 మంది రుత్వికులు -- 11 హోమగుండాలతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దంపతులు కూడా పాల్గొన్నారు.య“రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా, గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు అన్ని ప్రాజెక్టులు నిండాలి. ప్రతి చెరువు, ప్రతి కుంట జలకళతో కళకళలాడాలి. భూగర్భ జలాలు పెరగాలి. పంటలు పుష్కలంగా పండాలి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాలి. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలి” అని ముఖ్యమంత్రి గారు వరుణదేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డిగారు , మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు , శ్రీమతి కొండా సురేఖగారు, ప్రభుత్వ సలహాదారులు శ్రీ కె. కేశవరావు గారు , శ్రీ పి. సుదర్శన్ రెడ్డి గారు, మాజీ మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారు , ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గారు,పలువురు ఎమ్మెల్యే లు ప్రజాప్రతినిధులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా కొనసాగించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావుకు అఖిలపక్ష నాయకుల వినతి**

**సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి**

**ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తాలని అఖిలపక్షం విజ్ఞప్తి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 10 (అన్వేషనేత్రం ):**

హైదరాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను సూర్యాపేట మీదుగా కొనసాగించి, సూర్యాపేటలో బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి, సూర్యాపేట అఖిలపక్ష నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావుకు కోదాడలో వినతిపత్రం అందజేశారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని, ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తాలని వారు కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి--65పై హైదరాబాద్, విజయవాడ నగరాల మధ్య కీలక ప్రాంతంలో ఉందని నాయకులు తెలిపారు. పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటను బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో విస్మరించరాదని కోరారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని వివరించారు.సూర్యాపేటను బుల్లెట్ ట్రైన్ మార్గంలో చేర్చడం వల్ల ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. సూర్యాపేట ప్రజల చిరకాల డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేయాలని కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, ముఖ్య సలహాదారు రమణాచారి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి దేవిడ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ



వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, కోదాడ సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, జర్నలిస్టులు రాంబాబు, భూపతి రాములు, సీపీఐ నాయకులు కంబాల శ్రీను, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశం..

బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ గౌరవ శ్రీ రవీంద్ర నాయక్ గారు రావడం జరిగింది. వారు మాట్లాడుతూ అధికారం పొందనంతవరకు సామాజిక సమస్యల శాశ్వత



పరిష్కారం దొరకదు. మహనీయుల ఆలోచన విధానంలో గ్రామ గ్రామాన బూత్ సెక్టార్ కమిటీల నిర్మాణం చేయాలి. పిసిఎసి ఎస్టి మరి మైనార్టీల సంక్షేమం కోసం వాళ్ళ హక్కులు ఆత్మగౌరవం అధికారం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మిషనరీ మూమెంట్ ఒకటే మార్గమని చెప్పడం జరిగింది. మన సమాజంలో పెద్ద సమస్య ఏంటంటే మన బీసీ ఎస్సీ ఎస్టీ మరి మైనార్టీ ప్రజలు నిద్రలో ఉన్నారు, వారిని మేలుకొలపాలి తమ బలం ఏంటో తెలియజేయాలి, వారి హక్కులు వారి సంఖ్య వారి శక్తి రాజ్యాధికారం అని వారికి తెలియదు. కాబట్టి మన బహుజన సమాజాని జాగ్రత్త శక్తి మిషనరీ నడిపించే ఏకైక





పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని మన అందరి బాధ్యత అని తెలియజేశారు. నిరంతరం పోరాటం చేస్తేనే రాజ్యాధికారం వస్తుందని, రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ మరి మైనార్టీ ప్రజలను నడిపించే బాధ్యత మన అందరిపై ఉన్నదని, ఇప్పటికే అగ్రకులాల పార్టీలు పాలక ప్రభుత్వాలు బీసీఈసీ ఎస్టీ మరియు మైనార్టీ ప్రజలను అబద్దాల హామీలతో ఇప్పటికి మోసం చేస్తున్నారు.కార్పొరేట్ విద్యా వ్యవస్థ అత్యధిక పీసులు వసూలు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికి పట్టించుకోవడం లేదు అంటే పాలక ప్రభుత్వాలు మరియు ప్రతిపక్షాలు దీని గురించి మాట్లాడటం లేదంటే అన్ని పార్టీలు ఒకటేనని మీకు తెలియజేస్తున్నాను. మన అధికారాన్ని హక్కులను ఆత్మ గౌరవాన్ని సామాజిక పరివర్తన ఉద్యమాన్ని నడిపించేది మనకు న్యాయం చేసేది ఏదైనా ఉన్నది అంటే అది బహుజన్ సమాజ్ పార్టీ అని మీకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ లు మామిడి



స్టాలిన్ గారు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జి గుడ్డు కిరణ్ గారు, అసెంబ్లీ అధ్యక్షులు చెరుపల్లి లక్ష్మణ్ గారు, సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షుడు చింత నవీన్ గారు, వివిధ అసెంబ్లీ కమిటీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి నకిరేకల్ పోస్టర్స్ అసోసియేషన్ మరియు నల్లగొండ జిల్లా ఐజఖీ పిలుపుమేరకు వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని దళిత క్రిస్టియన్లకు ఎస్ సి ఓ ద కల్పించాలని 1950 నాటి చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును సవరించి భారత పార్లమెంటులో చర్చించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం( మెమొరండం) ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ లోని అన్ని చర్చిల పాస్టర్స్ విశ్వాసులు బహుజన మహాసభ(దీమీ) నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశి రామ్ మాదిగ బహుజన కమ్యూనిస్టు పార్టీ(దీజూ) నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ దళిత రత్న కొత్తపల్లి ప్రభాకర్ దుర్గం సైదులు రైతు కూలీ సంఘం( సిపి రెడ్డి) బొల్లెపల్లి అంజయ్య టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొమిడాల అండమ్మ దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన సైదులు బొబ్బలి రామ్ రెడ్డి కౌన్సిలర్ ఏర్పుల పరమేశం కోఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య.ఇబ్రహీం చిరుబోయిన యాదయ్య జిగిని బిక్షం రెడ్డి చిరబోయిన నరసింహా జంగిలి సైదులు ముప్పా సుఖేందర్ రెడ్డి సల్ల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారిని గొల్ల, కురుమల గొంగడితో సన్మానించిన హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్



తేదీ 10-18-2026 సోమవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ బీసీ హాస్టల్ ఎలిప్యాడ్ నందు సమృద్ధిగా వర్షాలు కురిసి సాగునీటి ప్రాజెక్టులన్ని జలకళ సంతరించుకొని తెలంగాణ రైతాంగం సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వరుణ యాగనికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గారితో కలిసి యాదవ కురుమ కుల సంప్రదాయమైన గొంగడితో ఘనంగా సత్కరించిన హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ వారితోపాటు అనుమల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

కేంద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు బాధ్యతాయుతంగా రాజీనామా చేయాలి

బీసీ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :10 ( అన్వేషనేత్రం ):

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్

బీసీ బిల్లును షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా బీసీలకు ద్రోహం చేసిన బిజెపి పార్టీకి చెందిన కేశీద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు తక్షణమే నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిసి హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ ముఖ్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీల పట్ల బిజెపికి ఎందుకు అంత అక్కసు అని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలని ఎన్ని మార్లు కోరినప్పటికీ ఎందుకు పెడ చెవిన పెడుతున్నారని, జన గణన లో కులగణన చేపట్టాలని దేశవ్యాప్త ఉద్యమం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో చలనం లేకుండా పోయిందని, జనాభా దాబాషా పద్ధతిలో రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని బడ్జెట్ లో కూడా జనాభా దాబాషా పద్ధతిలో నిధులు కేటాయించడం ద్వారా అన్ని కులాల వారికి స్వాతంత్ర ఫలాలు దక్కుతాయని ముఖ్యంగా ఇటీవల కాలంలో జన్ జీ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకుని ముందుకు సాగుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని విద్య వైద్యం న్యాయం దేశ ప్రజలందరికీ ఉచితంగా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా బిజెపి వారు షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ బిల్లును చేర్చాలని అంతకంటే గత్యంతరం లేదని తెలంగాణ వ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపొందుకున్నాయని ఇవాళ్ళ బీసీలకు ప్రధాన శత్రువు బీజేపీ బిఆర్ఎస్ అని వారికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తగుపాఠం నేర్పాలని ఆయన అన్నారు సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ముత్యాల భాస్కర్, బెల్లంకొండ గోవింద్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వల్లపు సైదులు, రాఘవ పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్

సూర్యాపేటలో 'బ్లాక్ డే' నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న పాస్టర్స్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :10 ( అన్వేషనేత్రం):

పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకుడు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం 'బ్లాక్ డే' (నల్ల దినం) నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... 1950 ఆగస్టు 10న వచ్చిన ప్రెసిడెన్షియల్ ఉత్తర్వు (పేరా 3) ద్వారా దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలను ఎస్సీ జాబితా నుంచి మినహాయించడం అన్యాయమని, మతంతో సంబంధం లేకుండా ఎస్సీ హోదా పునరుద్ధరించాలని కోరారు. ఈ మినహాయింపు వల్ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం రక్షణను దళిత క్రైస్తవులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫారసుల మేరకు న్యాయం చేయాలని, కేజీ బాలకృష్ణన్ కమిషన్ నివేదికను త్వరగా తేల్చాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్సార్, కేసీఆర్, చంద్రబాబు నాయుడు అసెంబ్లీ తీర్మానాలు పంపినట్లే, ప్రస్తుత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కూడా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ, ఖమ్మ,కాపు,రెడ్డి, బిసి ఉపకులాలు క్రైస్తవ మతాన్నీ స్వికరించిన రిజర్వేషన్ పలాలను పొందుతున్న నేపథ్యంలో దళిత క్రైస్తవులు / దళిత ముస్లింలను కుట్రపూరితంగా రిజర్వేషన్ తీసివేయడం అన్యాయని పేర్కొన్నారు. వెంటనే వారికి ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. ఈ





కార్యక్రమం లో బిషప్ సిహెచ్ సాల్మాన్ రాజు, రెవ శాంసన్ మామిడి, రెవ డా పి జాన్ మార్క్, రెవ యం హాజర్య, రెవ బి జవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు, బిషప్ గడ్డం డేవిడ్ రాజు, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, రెవ. తలకప్పల సుధాకర్, రెవ డా జలగం జేమ్స్, రెవ బాకీ పరంజ్యోతి, బిషప్ రెమడాల రూబెన్, గుంటూరు బాబు రావు, రెవ జక్కులరి రాజబాబు, ధరవత్ లాకు నాయక్, గుగులోత్ బాలాజీ నాయక్, సిహెచ్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





## శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయం

శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. సరిగ్గా వామప్ మ్యాచ్‌కు ముందు రోజు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయమైంది. నెట్ సెషన్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. శుభ్‌మన్ గిల్ బొటన వేలికి బంతి బలంగా తాకింది. దాంతో నొప్పితో శుభ్‌మన్ గిల్ విలవిలాడాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఆపేసి ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స చేయించుకున్నాడు.సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ ఫార్మాట్‌కు సిద్దమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2027లో భాగంగా రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లింది. మంగళవారమే అక్కడికి చేరుకున్న భారత్.. బుధవారమే తమ సన్నహకాలను ప్రారంభించింది. గురువారం నెట్ సెన్సేషన్‌లో శుభ్‌మన్ గిల్ తీవ్రంగా బ్యాటింగ్ సాధాన చేశాడు. అయితే బొటన వేలికి గాయం కావడంతో మెడికల్ సాయం తీసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ గాయం పెద్దదా? చిన్నదా? అనేది తెలియాల్సి ఉంది.ఇప్పటికే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో దేశవాళీ పేస్ సెన్సేషన్ అకిబ్ నబీకి తొలిసారి టీమిండియా పిలుపు దక్కింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో సరాన్ష్ జైన్ జట్టులోకి వచ్చాడు.



## ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే

**ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది.ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది.**

సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు.తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే ఉంది.రూ.14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## కింగ్ జాకీ క్వీన్..మూవీపై ఆసక్తికర అంశం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు.

## గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు. గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.



## సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434